శ్రీ రామలింగేశ్వర శతకము

13234

శ్రీ ర స్తు.

శ్రీ రామలింగేశ్వరాయైనమః.

శ్రీ రామలింగేశ్వర శతకము.

ఇది బెజవాడ తాలూకా కానూరు ఎలిమెంటరీ

పాఠశాలోపాధ్యాయుఁడగు

సాష్టీ మంగపతిరావుచే రచియింపఁబడినది.

మొదటికూర్పు 1000 ప్రతులు.

మంజరీ ప్రెస్, బెజవాడ.

1915.

కాపీరైట్ రిజిస్టర్డు.

దీని వెల 0—1—0.

ఉపోద్ఘాతము.

సుజనవరేణ్యులారా!

పరమేశ్వరానుగ్రహవశంబున నాంధ్రగీర్వాణంబులయందు నాకులభించిన పరిచితి లేశంబుచేత నించుక కల్పనాశక్తి నాయందుద్భవించి, గ్రంథకరణంబునకు మిక్కిలిగఁ బ్రేరేప తన్మహాకార్య సిద్ధ్యర్థముతొలుదొల్త పరమేశ్వరార్పణముగా నీ శ్రీరామలింగేశ్వరశతక రచనకుఁ బూనినాఁడ. గ్రంథరచనయందు నాకిదే ప్రథమప్రయత్నమగుటచేత నిందేమైన దోషములుండవచ్చును. వానిని మన్నించి సహృదయులు నాదరులగుచు నాకుఁ దెలిపినచో వందన పురస్సరంబుగా నందుకొని ద్వితీయముద్రణంబున సవరించుకొనువాఁడ.

కానూరు
బెజవాడ పోస్టు.
15—5—15

ఇట్లు విధేయుఁడు,
సాక్షి మంగపతిరావు.

—* పండితాభిప్రాయము. *—

బెజవాడపురవాస్తవ్యులును, రుక్మాంగద, గానసార, సమంజసి, ఇత్యాది వివిధగ్రంథకర్తలును అగు మ. రా. శ్రీ డి భగవంతరావుపంతులుగా రిచ్చిన యభిప్రాయము.

బెజవాడతాలూకా, కానూరుగ్రామవాసులగు సాక్షి ంగపతిరావుగారు నాకొసంగిన శ్రీ రామలింగేశ్వరశతకమును ంతముగఁ జూడఁగలిగితిని. ఈ కవితన హృదయము దుద్భవించిన ంథకరణోత్సాహసమయంబునఁ దత్కార్యసిద్ధికై స్వప్రయోజనమునకన్న నీశ్వరసాహాయ్యమందుఁ గల ప్రయోజనాతిశయమును గుర్తెఱిఁగి తొలుత నీ శతకపూర్వకంబుగ నీశ్వరప్రార్థన కార్యమును నిర్వర్తించుట శ్లాఘాపాత్రమును, భావ్యభివృద్ధిసూచకమును నైయున్నది. ఈ కవికి గీర్వాణపదప్రయోగము దాసక్తి యెక్కుడుగ నుండినను, ఆంధ్రగీర్వాణంబు లిందు సమంబుగనే ప్రయోగింపఁబడినవి. శైలి మృదుమధురమును, విషయము అనుభవసిద్ధమును నైయున్నది. ఈ కవి కిది ప్రథమ ప్రయత్నమే యైనను గ్రంథము చక్కఁగనే రచింపఁబడినది. ఇది భక్తులగువారలు దినదిన ప్రార్థనమునకై యుపయోగించుకొనఁదగియుండె నని నేనభిప్రాయపడుచున్నాను.

బెజవాడ.
25—5—15 } బేతపూడి భగవంతరావు.

శ్రీరస్తు.

శ్రీ రామలింగేశ్వరాయ నమః

శ్రీ రామలింగేశ్వర శతకము.

శా. శ్రీమత్పర్వతవర్గసీమను దేవుల్ రామపార్శ్వంబునన్
సామోదం జెలువొందు; విఖ్యాతి మస్తంబౌచు శోభిల్లు, ని
స్సీమప్రాభవమొప్ప లోకముల రక్షింపంగ దక్షుండవౌ
స్వామిన్ నిన్ను నుతింతు భక్తిమెయి దేవా! రామలింగేశ్వరా.

శా. దుర్గానందను, రామచంద్రు, హరు, శ్రీదోర్యతుల్, మహేంద్రముల్,
దుర్గన్, భార్గవి, వాణి, నంజనిసుతున్, మర్త్యావమత్పాప సం
సర్గంబున్ హరియించు విఘ్నపతి నస్మత్స్వాంతమం దెంచి, యో
భర్గా! నిన్ను నుతింతుఁ బద్యముల తేనెన్ రామలింగేశ్వరా. 2

మ. తత విఖ్యాతి జగంబునం దెసఁగి సద్గ్రంథప్రజంబెల్ల వ్రా
సి తగన్ బేరును, బెంపుఁ గన్న కవిప్రజసంఘమున్ జిత్తమం
దతిభక్తిన్ నుతియింతు సంతతము బుద్ధ్యాసక్తి వాక్సిద్ధికై
యతిరాడ్చిత్తమహోత్పలప్రకరసూర్యా! రామలింగేశ్వరా. 3

మ. అకలంకంబగు గాత్రమొంతయును నత్యంతంబు వర్జించి పుం
టికి నాసన్ వహియించి, దానిపయి నెంతే వ్రాలు నా మక్షికా
నికరంబుంబలె నొప్పులన్ విడిచి యెంతేఁ దప్పులే యెంచు నా
కుకవివ్రాతము వర్జనీయముగు నాకున్ రామలింగేశ్వరా. 4

మ. మహనీయుండవు నీకు మచ్ఛతకమున్ మత్సాక్షికిన్ బత్తిగా
నహహా! భక్తిని జేయనెంచితిని బుద్ధ్యాశన్ గటాక్షించి, ప్రే

మ హృదబ్జంబునఁ బూర్తిగా నిలిపి యస్మత్కాంతు నీదేహ్య మో
బహుళాంహఃపటలీమహాభ్రపృషదశ్వా! రామలింగేశ్వరా. 5

మ. తత సప్తార్థపరీతభూతలమునందెల్ల ఘోరసద్వృత్తి నే
కతఁ బాలించెడు క్షత్రియోత్తముని భాగ్యంబుల్ సమంబౌనె? సం
తతముల్ నిన్ను హృదంబుజాతమున సత్యాసక్తి ధ్యానించు భ
క్తతతి ప్రాంచిత శ్రీసమృద్ధికిని నీఁకేల్ రామలింగేశ్వరా. 6

మ. సురలున్, సిద్ధులు, సాధ్యు, లయ్యసురు, లక్షుద్రప్రభావాఢ్యులౌ
గరుడుల్, పన్నగు, లశ్వపత్త్రిలును, యక్షేంద్రుల్ మతిన్ సల్ప నే
రరు ధాత్రీస్థలి నే మహామహుల, నప్పర్జుల్? విలంపంగ న
ట్టి రమానాధనుతున్ నినుం గొలువ గంటిన్ రామలింగేశ్వరా.

మ. ఘరసన్మున్ బునుడించునట్టి కడు నుంపర్రస్థముల్ లేఁదు, నిన్
బునుడింపంగల దైవముల్ జగతి నెవ్వం జూడఁగా రాదు; చే
కురె యుష్మత్పదనీరజాతయుగ మస్మద్దాస్యసద్భక్తిచేఁ
బొరిఁ గొల్వంగల భాగ్య మేమి సుకృతంబో? రామలింగేశ్వరా.)

మ. మమతన్ నిన్ను హృదంబుజాతమున సంభావించుచున్, నిత్యముల్
విమలాధ్యాంచితచిత్తవృత్తి గురుసద్వృత్తిన్ ఘరన్ బూజన
ల్పుమనుష్యుల్ గృపఁజేరదీసి, యెపుడున్ బోషింతు; నాభాగ్యమో
చ మహాత్మా! మముబోంట్లకున్ గలుగనె నా? రామలింగేశ్వరా

శా. శూలీ! శిక్షితభూరిశౌర్యయుతరక్షఃపాళీ! దూరీకృతా
ఘాళీ! కేశవ, పద్మసంభవ, సురాధ్యస్తూయనానాసమి
త్కేళీ! బాలశశాంకమౌళీ! కుజనోద్దీర్ణాస్వయాధ్యాటవీ
కేలీ! రక్షితభక్తపాళి! యవివేకిన్, రామలింగేశ్వరా. 10

శా. చాలుంజాలుఁ ద్వదీయసేవ యిఁక నో శర్వాణీహృత్పద్మలో
లా! లాభం బిసుమంత కన్పడదు; మేలా? శంకరుండంచు నీ
వేలా పేరును దాల్చినాఁడవు? సుఖం బీయంగనే కాదె? నీ
శీలంబాతెయుఁ బెల్లమయ్యో నిపుడో శ్రీ రామలింగేశ్వరా. 11

శా. కాఁడో భక్తులఁ బ్రోవ వాఁడో? లేకన్ భక్తులన్ బ్రోవఁగా
లేఁడో? వైరుల సంహరించి యమ రాజేన్ రక్షణన్ సల్పుచు
న్నాఁడో? మూఢుఁ డువీఁ డితం డనుచుఁ బసియు న్నా కేమటం చెంచియు
న్నాఁడో? యంచుఁ దలంతుఁ, దెల్పు మిఁక శంకన్ రామలింగేశ్వరా

శా. నీ కారుణ్యము నాపయిన్ నిలిపి తేనిన్ నా కశక్యంబు భూ
లోకంబందునఁ గల్గ బోదు కృపలో లోపంబుఁ గావించినన్
నా కెందేని నొకింత సౌఖ్యమె జగానన్? గాన నిన్నెంచుటల్
నీ కారుణ్యముఁ జేడఁదగోరె సుమి తాల్మిన్ రామలింగేశ్వరా. 13

శా. ప్రోద్యద్భక్తి నెలంగ నేను శతకంబున్ నీపయిన్ వ్రాసెదన్
బద్యంబుల్ తగఁ గూర్చి, నీవుఁ గృప సంభావించి చేకొమ్ము; నీ
హృద్యంబైన పదాంబుజద్వయమునన్ బూజఁ గావింపఁగం
బద్యంబుల్ రచియింప శక్తిఁ గృప నిమ్మా రామలింగేశ్వరా. 14

శా. నానాసత్కవిపుంగవుల్ కావ్యముల విన్నాణంబుగా వ్రాసి, ని
న్నానందంబునఁ గొమ్మనంగఁ గృపఁ గొన్నావంచు వీక్షించి, నీ
కేనున్ భక్తిని నీయఁ బూనితి శతంబేఁ బద్యము ల్గూర్చి; వే.
తే నీవెంచక సత్కృపన్ గొనఁగదే శ్రీ రామలింగేశ్వరా. 15

మ. సగుణుండంచు నుతింపనా? హృత్ఫలవాంఛన్ నిర్గుణుండంచు నా
త్మగణింపంగను నొప్పునా? తెలుపుమా దాక్షిణ్యతన్; సందియం
బుగఁ దోఁచెన్ నిను నెట్లుగాఁ బలుక నొప్పుం దద్విధిన్ వేగమే
త్రిగుణాతీత రహస్యమాచును దనర్చన్ రామలింగేశ్వరా. 16

శా. రాముండే యిల దేవుఁ డంచనెదు నా ప్రాజ్ఞోక్తి నమ్మంగ నౌ
నా? మేలియ్యది కాదు నమ్మఁదగ దన్నా యందునా? లేకయా
భీముండే సుఁడు దేవుఁడంచ నెడి యా విద్వత్సువాక్యంబు హృ
త్సీమన్ నమ్మఁగ నొప్పునో, తెలుపరాదే రామలింగేశ్వరా 17

మ. హయమేధాది మహాధ్వరంబులను జేయన్ సౌఖ్యమా? యామ్నా
త్రయమున్ రోసి, మనంబు నిశ్చలతనొందన్ గాంచి, యజ్ఞానమున్

లయముం బొందఁగఁ జేసి, చిత్తమున జ్ఞానంబుఁ బ్రతిష్ఠించి, య
ద్వయరూపుండగునిన్ నుతింపసుఖదంబా? రామలింగేశ్వరా. 18

మ. శుభదృష్టిన్ గని భక్తిపుంజమునకున్ సుజ్ఞానముం, బ్రేమచే
విభవంబున్ దగ నిచ్చి రక్షణము నీవే సల్ప దక్షుండవై పిం
క భువిన్ వేల్పొకఁ డెన్న భక్తజనరక్షాదక్షుఁ డున్నే యటం
చు భవధ్యానము సేయుచుంటిని యెనున్ రామలింగేశ్వరా.

మ. ఇభచర్మాంబరధారి! నిన్ను మది నెంతే భక్తిఁ ధ్యానించువా
రి భయంబుల్ వెసఁ దీర్చి బ్రోతువఁట, భూరిధ్యానయుక్తుండనై నా
చు, భవత్సద్గుణరాజి నెన్నుచును సత్కీర్తి ప్రియంబొప్పఁ బ్రో
వ భరంబే వచియింపఁగాఁగదవె దేవా! రామలింగేశ్వరా. 20

మ. అభవుండైననినున్ వచించును సముద్యచ్ఛాస్త్రసంఘంబు లెం
దు భవుండంచును, హేతువెయ్యదియొ మాకుం దంచు నెంచంగఁ బో
క భవచ్చిత్తమునందుఁ దెల్పినను నిష్పాపట్టితన్ నిన్ను నెం
చి భజింతున్ గిరిజామనోహర! హరా శ్రీ రామలింగేశ్వరా. 21

శా. కామక్రోధములం ద్యజించి, పృథుసౌఖ్యంబైనరీతిన్ మహా
ద్దామప్రక్రియ నీపదద్వయముఁ జిత్తంబందు వర్ణించి, స్వే
చ్ఛా మార్గంబున నిన్నుఁ గన్గొనఁగ స్వచ్ఛంబైన మార్గంబు సు
శ్రీమీరన్ వచియింపవేఁడెద నినున్ శ్రీ రామలింగేశ్వరా. 22

శా. నే మర్త్యుండను, జ్ఞానయుక్తి నిను వర్ణింపంగ నా కెయ్యెడన్
సామర్థ్యంబది చాలనేర్చునె? జగత్సంపూజ్యచారిత్రు ని
న్నే మాత్రంబును సూరిపుంగవులె తా మెంచంగలేరట్టిచో
శ్రీమద్దైవమవతీమనోజ్ఞఖమణీ శ్రీ రామలింగేశ్వరా. 23

శా. కామధ్వంసక, భక్తరక్షక, జగత్కల్యాణసంధాయకా
భీమాకార, మహాప్రతాప, గిరిజాహృత్పద్మమిత్రాయితా
శ్రీమద్దివ్యమునీంద్రవంద్యపదరాజీవా! స్ఫురద్దివ్య భా
వా! మాతంగనిశాచరాబ్జగజరూపా! రామలింగేశ్వరా. 24

శా. ఏమార్గంబున, నెవ్వ, రెవ్వ, రిటు నిన్నేఁ గన్మార్గంబులు ద
ప్పామార్గంబు నచింపవేఁడెద సముద్యద్దుర్భికాపన్న్యచి
త్తా! నుస్థిర్యాము భవన్మయున్నందని చిత్తంబాదు నన్నుంచకన్
శ్రీమద్భాసురతీమనోజ్ఞ ఖమణీ! శ్రీరామలింగేశ్వరా. 25

శా. వేంచేన్ నేసెన్ నన్వ్య నివసుల; ధర్మిని నీ సుమార్గంబులన్
జూపెన్; నన్ను ముందుఁగాని మా మాదున్ దుష్టులన్ బేర్మినేఁ
గూడెన్; నల్లనిపించుఁ బుద్ధినను నటేంద్రప్రభావాప్య నీన్
వీడన్; మీఁదిఁ ద్వాదిష్ట; మెష్టు గతి నవే రామలింగేశ్వరా. 26

శా. రావా? భక్తుల భూరిసత్కృపను సంరక్షింప; రక్షింపఁగా
లేవా? హాలహాలాత్తివేఁడఁగను నైలింపా? రక్షింపను
న్నావా? భక్తగణంబు నెల్లపుడు సంరక్షించు దేవుండవున్
గావా? తెల్పి కృతార్థుఁ జల్పు నను వేగన్ రామలింగేశ్వరా.

శా. స్వర్గప్రాంచితసౌఖ్యతుల్యమగు యుష్మద్భక్తి వర్జించి, దు
ర్మార్గవ్రాతముఁ గూడి, సంతతము నున్మాదంపునుం బోలె నే
దుర్గుణ్యాధికతన్ వహించి ధర నెందున్ జేమఁ బెంపేని, యే
మార్గంబున్ గనకున్నవాఁడను దరింపన్ రామలింగేశ్వరా. 28

శా. త్వత్కారుణ్యము లేకయుండిన నినున్ వర్ణింపఁగాఁజాల నీ
ద్వత్కారుణ్యము నాపయిన్ నిలుపు మయ్యా! లేకయున్నన్ భవ
త్సత్కృపజద్వాయి పిడనంచు నిటులన్ బ్రార్థించుచున్నాఁడ యు
ష్మత్కారుణ్యముఁ జూడి, ప్రోపుమికఁ బ్రేమన్ రామలింగేశ్వరా. 29

మ. కినుకవాకేమనియెంతురో యనుచు నీకిన్ భీతిఁ బోనాడి స
జ్జనసంఘుంబిది నీతికాదనఁ దిరస్కారంబుఁ గావించి వం
చనబుద్ధిన్ వహియించి, దుష్పథము హైన్యంబంచు లోనెంచకుం
డిన మూఢుండను బ్రోవవేఁడుకొనుచుంటిన్ రామలింగేశ్వరా

మ. బలమా క్షీణమునొందె, నెంతయును దుర్జ్ఞానంబుమెండయ్యెఁ, బె
ద్దలచేఁ దిప్పచిన్నొల్లచే మనముఁ గల్త్రింపొందె, లోకంబు మూఁ

కలుగాఁ గూడి వచించు నిందలకు నాఁగంజాలకున్నాఁడ, న.
గ్గాలునన్ ధైర్యమునిమ్ము యుక్తముగ నాకున్ రామలింగేశ్వరా.

మ. గురుభక్తిన్ నినుఁ గొల్వనెంచినను నాకున్ గామమోహాదులు
ధురవృత్తిన్ నినుఁగొల్వనీయక నిబద్ధుం జేసెఁ దుర్వికృతుల్.
పిరియం జేసి మదీయచిత్తము నసద్వృత్తిన్ నినున్ గొల్వఁగ.
న్గాలుకిన్ బ్రేమనొసంగవే యిపుడు శూలీ! రామలింగేశ్వరా. 32

మ. ప్రణుతుల్ సేయుచు, నిత్య సత్యధిక సద్భక్తిన్ మహాంబాదుదు
గ్గుణముల్ వీడి, భవన్మహోజసము నేరుం జల్పినన్ వారి స
ద్గుణ శోభిల్లఁగ నీవు పుత్రుఁగనురీతిన్ గాంచి పాపాళి మా
న్గణమున్ జేసియుఁ బ్రోతు వెంతయినయుమారిన్ రామలింగేశ్వరా

మ. గణనాతీతములై, విశుద్ధములునై సర్వోత్తమా సద్భవ
ద్గుణముల్ వర్ణనసేయ నాతరమె? రక్షోవైరిరక్షోత్కృపా
చణా! మత్కల్మషవర్గమున్ హరణమున్ సల్పంగదే భక్తపో
షణా! నీభక్తుండఁగాన నన్ను ల నుతించన్ రామలింగేశ్వరా

మ. అదరెన్ గుండియ లస్మదీయమగు పాపాళిన్ హృదంభోజమం
దుదగన్ జింతనసేయ, నెన్ని యిఁకముందున్ జల్పనున్నానో, తోఁ
సమస్ఫీసిం ద్యజియింపనెట్లుగలుగునో? భీస్వాంతుండనై యుంటి నే
వేద నిన్ నాదగు బీతుమాన్పుమిఁక నో శ్రీ రామలింగేశ్వరా

శా. నే లెక్కింపఁగ రాని పాపములు క్షోణిన్ జేసియున్నాఁడ, నే
లీలన్ వ్రాఁతురొ చిత్రగుప్తులు, యముండేయాజ్ఞ నిఁబూనునో
యేలీలం బొనరింత్రొ తద్భటులు నా కేమార్గముం దోఁచ దే
క్కాలింతో మొఱ యంతకున్ననుపయయ్యా! రామలింగేశ్వరా

శా. క్రూరత్వంబునఁ గిల్బిషంబులను లోకుల్ సల్పి దుష్ప్రాప్తిచే
ఘోరక్లేశంబులఁ బొందుచుండ్ మదిని జంకున్ లేకయీచేటు మ
త్ప్రారబ్ధంబని ధాత వ్రాసెనని నిందల్ పేతురీ యూహ నన్.
జేరెన్ దెల్పఁగ లేదు సద్గురుఁడఁగా శ్రీ రామలింగేశ్వరా. 37

మ. ప్రకటప్రేమను భానురాక మనసారన్ గోరు నీరేజము
ల్లోకలంకాత్మును జంద్రురాకఁ గుముదం బాసించుచున్నట్లు ద
ప్పికఁ గొన్నాతఁడు నీరుఁ గోరుగతి నే విశ్వాత్మ! భక్తాళికో
రిక లీయంగల నిన్నుఁ గోరితి నెదన్ శ్రీ రామలింగేశ్వరా 38

మ. గతజన్మంబున నేనొనర్చిన యఘౌఘం బిప్డు నన్ లోకనిం
దితుఁ గావించి, భవత్పదాంబుజముఁ బ్రేమన్ గొల్వఁగానీక, బా
ధితుఁ గావించెను; దానిఁ బాపుమని యొంతేభక్తితో నిన్నుఁ గో
ర్చితి నంహఃప్రవిదారణుండ వనుచున్ శ్రీ రామలింగేశ్వరా 39

మ. తత కామాద్యరివర్గయుక్తుఁడనునై దౌరాత్మ్యతన్ దుష్టసం
గతిచే సద్గుణసంఘమున్ విడిచి నిక్కంబీ భువిన్ సద్గియున్
గతమున్ బొందు వారికిలిఁగను నున్నాఁడ నిన్నుం బ్రీతి నెం
చితి నో షడ్గుణపూర్ణ! కావు మికనన్ శ్రీ రామలింగేశ్వరా 40

మ. భవదీయాంగన గౌరి, నీదగు ధను శ్చాపంబు హేమాద్రి హై
మవతీపైత్రుఁడు మామ, లింగశిలయుష్మన్మూర్తియా హా! భవ
ద్భవనంబా రజతాద్రి, కామహరతన్ భాసిల్లు నీ ప్రేమ పే
ర్మి వడి న్నిమది నానుతి స్థిరఁగునే శ్రీ రామలింగేశ్వరా 41

మ. నర జన్మంబును గాంటనుగ్రహము, చెందశ్లీన న్మాఘుష
స్ఫురణం బెందు టశక్య, మట్టిలయిన న్విజ్ఞానముఁ గాంచ నే
రరు, తా మద్దియుఁ గాంచి రేని నిను సర్వజ్ఞుఁ భజింపంగ నెం
చిరి వారెవ్వరో? లభ్యజన్ములుగదా శ్రీ రామలింగేశ్వరా 42

మ. ఝషకేతోగ్రప్రగర్వమారణ, దురాశాలోలతఁ జిక్కి దు
ర్విషయాసక్తుఁడనై, నిరంతరము దూరీభూతసుజ్ఞానినై
తుషితాదిస్తవనీయపాదయుగు నిన్ స్తోత్రంబుఁ గావింపఁగాఁ
గృషి నే జేయఁగనైతి నజ్ఞుఁడనునై శ్రీ రామలింగేశ్వరా. 43

మ. అవినీతిన్ విషయంబులందుఁ బడి నిన్నర్చింపకున్నట్టివా
రవనీచక్రమునందు లక్షలుగ లేరా? నేనొకండనే మహా

గ్రవృష్టవ్రాతము నట్లు సేసితివె? సర్వజ్ఞుండవైయుండి, స
న్నివ! రక్షింపకుపేక్షఁజేసెదవిటుల్ శ్రీ రామలింగేశ్వరా 44

మ. నతిఁగావింపుచు, స్తోత్రముల్ సలుపుచున్మత్తేభశార్దూలముల్
శతము న్నీకునొసంగుచుంటిఁ, బ్రతిగా సర్వేశ! నాకిమ్ము సం
తత మున్నిన్నెలువంగఁ జిత్తము, భవత్కైలాససౌఖ్యంబుఁ, గో
రితి నీ రెండును నిన్ను భక్తవరదా శ్రీ రామలింగేశ్వరా. 45

మ. నరులందున్ననుఁ బోలు మందమతియుస్వార్థార్థగాముండు లేఁ
డరయ, న్వేల్పులయందు నీసముఁడు లేఁడంచు న్విచారించి దు
ర్భరదుష్టార్థమునందు నన్నడుపు పాపంబుల్ హరింపంగ ని
న్దిరమౌభక్తిని వేఁడుచుంటిని మది న్శ్రీ రామలింగేశ్వరా 46

శా. చండప్రాంచితసత్తపోమహిమచే సత్యంబుగా మౌను లీ
శుం డేఁడీయని నిన్నుఁ గానక మది న్శోధింపుచున్నార, లే
యండ న్గానక నిన్ను వేఁడితిని నే నత్యంతము; న్బ్రోవు మే
రిం డాయంగను బోవఁ గావుమనుచు న్శ్రీ రామలింగేశ్వరా.47

మ. పరమేష్ఠిత్వమునొంది లోకములు సల్ప, న్విష్ణురూపంబున
న్బరిరక్షింప, హరత్వమొంది తుది నంతంబు న్బొనర్పంగ, ని
ద్ధర నీ కయ్యదిచెల్లెఁగాక, నెరుచేత న్నంతయౌనే? భవ
త్థిరమాహాత్మ్యమునెంతుఁబ్రోవుమిఁక న్శ్రీ రామలింగేశ్వరా48

మ. అభిమానంబును వీడి, యాచనను దైన్యత్వంబున న్సల్పి, నే
నభవా! స్వోదరపోషణార్థమయి నిన్నాత్మ న్నిమేషంబు భ
క్తి భజింపంగను నూహసేయనయితిన్, గ్లేశంబులంబొంది నొ
చ్చి భవద్భక్తి మెలంగుచుంటి నిపుడో శ్రీ రామలింగేశ్వరా.49

మ. నిను నిర్జింపఁగనెంచి పుష్పశరముల్ నీపైని గుప్పించి శౌ
ర్యనితాంతత్వముచూపు చిత్తజుని సమ్యగ్ఫాలనేత్రాగ్నిచే
తను నిర్జింపవె! నన్జయింపఁగను జిత్తంబందు నేరెంత్రు వా
రిని నిర్జ్లే యొనరింతు, నంచనుగతిన్ శ్రీ రామలింగేశ్వరా 50

మ. కరముల్ మోడ్చి శివా! త్వదీయతనయుల్ గాంచ న్యాయంబె నన్
దరిఁ జేర్పంగదె? శోకసాగరము నీఁదన్ జాలనం, చన్యథా
శరణం నాస్తి యటంచుఁ, బెట్టు పతిభిక్షం, బం చనన్, భర్త ని
చ్చి రతింగాచిన ప్రేమ యెందరికినో శ్రీ రామలింగేశ్వరా. 51

మ. చతురాస్యత్వము; దుర్మదత్వమున యుష్మచ్ఛక్తి నీక్షింపలే
కతిహార్ఖ్యంబునఁ ద్వత్ప్రియాంగననుమోహాయత్తతం గాంచి బ్ర
హ్మంతగన్ బొందఁడె, నీపరాక్రమము బమ్మన్ గిమ్మనన్ లెక్కగా
క్షితిఁ గైకొన్నె తలంప నెప్పుడయినన్ శ్రీ రామలింగేశ్వరా.

శా. సంగాదుల్ బరివర్జనన్ సలిపి, నిస్సారంబులం చెద్దియే
నిం గాంక్షింపక, నీశ్వరార్పణముగా నెక్కర్మలం జల్పు చెం
దుం గాపట్యములేక కష్టసుఖముల్ తుల్యంబుగా నీదు మూ
ర్తిం గామించి భజించు ధన్యుఁ డెపుడున్ శ్రీ రామలింగేశ్వరా.

మ. అనిమేషుల్ త్రిపురాసురవ్రజముచే నత్యంత కష్టంబుఁ బొం
ది నయంబొప్పఁగ నిన్నుఁ గాంచి హర! యీ దేవారులం ద్రుంపుమం
చన నీ వప్పుడె త త్పురారి చయసంహారంబుఁ గావించి, తెం
చిన మ ద్వైరుల న ట్లడంపఁ దగదే శ్రీ రామలింగేశ్వరా. 54

మ. నిను నత్యంతతపంబు సల్పి కని తండ్రీ నాదు హస్తంబు నె
వ్వని మస్తంబున నుంతు వాఁ డపుడె చావంగా వరం బిమ్మటం
చును భస్మాసురుఁ డర్థి వేఁడఁగను నో శుద్ధాత్మ త త్కాంక్షలి
చ్చిన నీ కెందు మదిచ్ఛ నీయ భరమా శ్రీ రామలింగేశ్వరా.

మ. పటుభక్తిన్ నిరతంబు ని స్మదిని సంభావింపఁగా నన్ను న
క్కటా! కావం దలఁపూన వియ్యెడ భవత్కైలాససౌఖ్యంబుఁ గో
రుటచేఁ గల్గిన నేరమా? మఱియు నీ ద్రోహంబుఁ గావించి తం
చిటులన్ బల్కి క్షమింపఁగాఁ దగదొకో శ్రీ రామలింగేశ్వరా.

మ. శశినిన్బాదముచేతఁ ద్రొక్కియును శీర్షంబందునన్ దాల్చి తౌ
భృశమా ప్రేమను; నాతఁ డెట్టిఁడొ? భవత్ప్రేమాస్పదుఁ డయ్యె, న్భవ

ద్వాశనస్త్రి, స్పదసేవనానిరతు, న న్పాలింప యత్నింప, వే
రి శివా! నక్షను పంగలారలు భువి శ్రీరామలింగేశ్వరా. 57

మ. వృషగాదియ్యాది, సత్యమయ్య విను నెమ్మిన్ నీకు, హేరంబనా
ము, షడాస్యున్ గనినట్టివాని, కనయంబున్ యక్షసహాయము
స్తుషితాద్రిస్తవనీయపద్మగున కీ శ్లోకీశ హాయుంబయ్యె నా
వృషభం బెంతటిపుణ్యశాలియొగదా శ్రీరామలింగేశ్వరా. 58

శా. నీకు న్సంతతసేవసల్పి విబుధానీకంబు కామ్యార్థముల్
పేఁకన్బొందిరటంచు సూరిజనముల్ విన్పింపఁగా నేను న
స్తోకంబైచను భక్తినెప్పుడును సంస్తోత్రంబుఁ గావించి, నీ
చే కామ్యార్థము లొందఁగాఁదలఁచితిన్ శ్రీ రామలింగేశ్వరా

మ. విను! నే నెట్టియఘంబుల న్గలిపిన న్వెందయ్యో నీనామ మ
న్త్రని నా శ్రోత్రములం బడంగఁ, బలుక న్శ్రీమీరు పచ్యంబుఁ గ
న్గను, నిష్పాపుల కెట్టి సౌఖ్యమిడునో? లేశంబునేఁ జెప్పనెం
చిన సాధ్యంబగు నే తలంప వరదా శ్రీరామలింగేశ్వరా 60

శా. దైవంబున్గలదంట నీకును వినా, తద్దైవము న్వేడఁగాఁ
గైవల్యంబును నిచ్చి ప్రోచునంట నిక్కంబౌనె యిమ్మాటలున్
దైవంబైన నుతించినంతటనె వాంఛ ల్దీర్పఁగా రావొకో
సేవజ్జేసిన నీవు ప్రోచెడు క్రియన్ శ్రీ రామలింగేశ్వరా. 61

మ. బలిపుత్రుండు నినున్భజింపఁగను భావంబెంతయో పొంగ వాఁ
కిలికిన్ గావలియుండినాఁడవఁట, భక్తిన్నిత్యమున్ నిన్ను హృ
జ్జలజాతంబునఁ గొల్చునాకిటు భవత్పాదాబ్జముల్ ప్రేమరం
జిలఁగాఁజూపవు, పూజసల్పుటకునో శ్రీ రామలింగేశ్వరా. 62

మ. మఱుఁగుజ్జొచ్చిన వాని నిప్పగిది నోమన్నొకో ప్రోఁద్రోఁచి, ని
ష్ఠురుణజ్ఞాపెడుపాడియయ్య? మునుమార్కండేయుఁడిమ్మాడ్కినీ
మఱుఁగున్ జొచ్చినఁ బ్రోవలేదె? యతఁడేమాన్యంబు నీకిచ్చెఁ? జె
చ్చెర నన్నోమఁదలఁపు మిప్పుడయినన్ శ్రీ రామలింగేశ్వరా.

మ. మును(గన్నిస్థముగా(గనుండె వినుమా! మోహాబ్ధి మచ్చిత్త నౌ
క నిజంబిప్పుడె, నావికత్వమున ముగ్గంబోకయుండంగ(బ
ట్టి ననుం దీరము(జేర్పు శీఘ్రముగ నేడే; నీ కసాధ్యంబు ధా
త్రిని నెందేని(దలంచిచూడ(గలదే శ్రీ రామలింగేశ్వరా. 64

తనువుల్ శాశ్వతమంచు, సంపదలు నిత్యంబంచు, నూహించి,ధ
ర్మని శిక్షావిధి నెంచ(గామరచి, దుర్మోహంబు వాటించి, న
న్ననువాకేరియటంచు, నింతవఱ కన్యాయ్యాధ్వముం బట్టి చే
సినవాడన్ నిను; నన్ను(బ్రోవ నిపుడో శ్రీ రామలింగేశ్వరా.

మ. యమునిం జంపె మునీంద్రసూన్వవనపృథ్వాశాసమాయత్తుడై
క్రమమైనన్ ననుం బ్రోవగావలదె? సంరక్షించు(దానే యటం
చు మదిన్భావన(జేసినా(డను, పరేశుండౌట మత్కాంక్ష ని
చ్చి మహాత్మా! భవదీయభక్తి నిడుమా శ్రీ రామలింగేశ్వరా.66

మ. శరణంచున్ నిను నమ్మినాననుచు సత్వర్థాత్మప్రార్థింప న
త్తఱి వానిన్గరుణించి, కోర్కులను వత్సా! కొమ్మటం చీయవే
సరగన్, నీపదపద్మయుగ్మమును బూజన్ జేతు(జూపింపుమా
స్థిరచిత్తంబున సంతతంబు సుమతిన్ శ్రీ రామలింగేశ్వరా. 67

మ. హర! బ్రహ్మాఖవైరిసంహర! సుభక్తౌఘపరిత్రాణతా
దర! సమ్మానితబుద్ధిసాగర! సుమాస్త్రప్రాంచితోద్యత్ప్రసుం
దర! శీతాచలజామనోహర! మహోద్యద్దివ్యప్రేమాకరా
స్థిరచిత్తంబున వేడుచుంటి నెపుడున్ శ్రీ రామలింగేశ్వరా.68

మ. వరదా! కోరినకోర్కులిమ్మనుచు సంభావింపుచున్నాను బ్రో
వర, దారిద్ర్యము సంహరించియు, భవత్ప్రాపున్ గటాక్షించినీ
వరదాక్షిణ్యము నాపయిన్ నిలిపిదేవా! యంచు(బ్రార్థించితిన్
జిరభక్తిన్ హృదయంబునం దెపుడు నిన్ శ్రీ రామలింగేశ్వరా.

మ. కనుమా! నాదగు దీనవృత్తి, యటుగాకన్ వేగ నన్జేర ర
మ్మనుమా! యట్లులుగాక, దర్శనమునీయన్ నీకు వేవేగ(బా

మ్మనుమా! నిన్ననఁగూడదంచనుమ! యే న్యాయంబు మూరాడ, పెం
చినవాఁడన్ నిను నోటిమాటకటవా? శ్రీ రామలింగేశ్వరా. 70

శా. చేతంగానిదియైన, సాధ్యమగునా చేయంగ, నంచెంచ కీ
రీతిన్ నీశతకంబు వ్రాయుటకు నర్థి న్బూనియున్నాను; నే
జోతల్ సల్పెద దీనిఁ గైకొనఁగ నిచ్ఛ్; నిట్టు లర్థింప నీ
ప్రీతిన్ బొందుట కేఁగదా తలఁపఁగన్ శ్రీ రామలింగేశ్వరా.

శా. దుష్కృత్యంబుల నెన్నొ సల్పితిని, నీతోఁ జెప్పఁగా నేటికిన్?
దుష్కాపట్యము చిత్తమం దిమిడె, నే ద్రోహంబులం జేసితిన్
శుష్కించె న్ధిషణాబలంబిపుడు, నన్నున్ద్వాదశాత్మాబ్జ శో
చిష్కేశాంబక! కావఁగాఁ దగదొకో శ్రీ రామలింగేశ్వరా. 72

శా. భీష్మంబయ్యె, మదీయకిల్బిషమహార్థిన్ జిత్తమం దెంచఁగా
యుష్మన్నామసుబాడబాగ్ని కలదం చూహింప నిర్భీతియా
భీష్మాకారముతోడ నీవు నిలువ న్బింపేది పాపౌఘ మ
ద్భీష్మంతుంగను నా తమిస్రసమయగున్ శ్రీ రామలింగేశ్వరా.

మ. నిను న్యక్కారపు భాషలన్బలుకుచున్ నిందించి, దూషించి, నిన్
గనిన న్ద్రోసమటంచుఁ బల్కు నల దక్షుబ్రహ్మ, నత్యంతక్రో
ధనికాయంబగు వీరభద్రుఁడను ప్రోద్యన్నామముం దాల్చి త్రుం
చిన నీకెవ్వరు సాటి దైవము లిలన్ శ్రీ రామలింగేశ్వరా. 74

మ. అరయన్ నిన్ను భజింపుచుండుటను; రాజ్యంబెల్లఁ గోల్పోయి, శ్రీ
కరకాంతారమునన్జరించి, తనయున్ గాంతామణి న్విక్రయిం
చి రయంబొప్పఁగ మాలవానికిని దా సేవ న్దగన్జేసి వే
సిరి త్రైశంకుఁడు గైకొనండె మరలన్ శ్రీ రామలింగేశ్వరా. 75

మ, జగముల్ నీవలనన్బ్రసృష్టియగు, నాశంబౌను నీచేతనే,
జగముల్ నీయుదరంబునం దెసఁగు నీశా! లోకమం దెల్లచో
నొగి నీ వుండెద, విట్టులౌట జగముందున్ నీవు గల్గంగ, లే
ని గడే న్యాయమునొందు నిశ్చయముగ శ్రీ రామలింగేశ్వరా, 76

మ. ఋణానుబంధంబులచేత, గేహ పశు పత్నీ పుత్ర సంఘంబు ధా
రుణిఁ గల్గున్; ఋణబంధముల్ జనఁగఁ దీఱున్ దీనికై చింతఁ జెం
దిన లాభంబది యేమటంచు నిను సద్భక్తిం గొల్చు నెవ్వాఁడు వా
నిని ధన్యాత్ముఁడుగాఁగఁ జెప్పవలయు శ్రీ రామలింగేశ్వరా.77

మ. చదువుల్, సంధ్యలు, శాస్త్రముల్ శ్రుతులు, నా సంగీతముల్, నృత్య సం
పదలున్, సాములు, శస్త్రవిద్యలును, దుర్వారంపుటుద్యోగముల్
మధురంబైన కవిత్వమున్, గథలు నేలా? నిన్ను ధ్యానించినన్
చిదచిద్రూపక వాంఛితంబు లిడవే శ్రీ రామలింగేశ్వరా. 78

మ. చనియెన్ న్యాయము గంగలోఁ గలిసి, పెచ్చన్ మీఱె నన్యాయ మెం
తని వాక్రుచ్చెద, న్యాయమే పనికి రాదయ్యెన్, దలంపంగ నే
పని కన్యాయమె ప్రాపుగా నిలిచె దేవా! యీ జగంబందు స
ద్ధనుఁ గిన్నను దోసమంచుఁ దలఁతే శ్రీ రామలింగేశ్వరా.79

మ. కలఁడా! భక్తులఁ బ్రోవ నీశ్వరుఁడు లోకంబందు, నన్నోవఁగాఁ
గలఁడా! మున్ను నుతించినంతటనె భక్తిశ్రేణి రక్షించె న
న్నల రీతిన్ గనలేఁడె యంచు మది నత్యంతంబు నే నెంచుచుం
టి, లసత్ప్రేమను నిన్ను నాదు నుతుల శ్రీ రామలింగేశ్వరా.80

మ. అనుకూలంబుగ వత్స! నీకు నెది నే నర్థిన్ బ్రసాదింతునన్
గొనుమంచీయఁగ నెంతుఁ? జెప్పుమనుచున్ స్వర్ణంబుగా నన్నుఁ బు
త్రుని గీతిన్ గని యడ్గరాదె? యిటులీ క్రోధంబు నీకేల? పి
ల్చిన నోహోయని పల్క విట్లు తగునా? శ్రీ రామలింగేశ్వరా.

మ. కనకక్ష్మాధరమయ్యెఁ జాపము, హిమక్ష్మాభృద్వరుండయ్యె మా
మ, నయంబొప్పఁగ వెండికొండయిలు సంప్రాప్తించె, నెంచంగ నా
ధనదుం డయ్యెను మిత్రసత్తముఁడు, భక్తశ్రేణి నీకేల? న
చ్చిన బంధుల్గలరంచు నెంతె చెపుమా? శ్రీ రామలింగేశ్వరా.

మ. కనలేవైతివి నా మనంబు, నిఁక రక్షన్ సల్పు టెట్లౌను; వే
వినలేవైతివి నా మొఱల్, న్విదప నపేక్షించు టెట్లౌను; ర

మ్మన లేనైతివి, భూరిసద్వారము లీయంబూను కెట్లైనా; చూ
చిన లేనైతివి, భూతలంబునను నో శ్రీ రామలింగేశ్వరా. 83

ము. మనలేదే ఘర సింతకాలమును సంరక్షింపకున్నన్? దినం
గనులేదే మఱిసీవు సంగకయయున్నన్ భక్తమున్? భక్తినేఁ
జనలేదే మఱిసీపు రమ్మనక యుష్మద్గేహముం జేరిఁ? వి
ల్చిన లేదేదయ? లేక యింక మననా? శ్రీ రామలింగేశ్వరా.

మ. కనకున్నాఁడపు నాదుదిక్కు నిను పోత్కంఠ్యంబునన్ వేడఁగా
వినకున్నాఁడపు నాదు ప్రార్థనము సీ కీశ్వాత్మకత్వంబ దెం
మనదాఁగెన్? నచియింపు నిక్కముగ నీతో వాద మింకేల? కాం
చినవాఁడన్ విను, కింక నేది యనుగన్ శ్రీ రామలింగేశ్వరా.

మ. ఘనమున్ గోరఁగ లేను, భూమినమగన్, ధాన్యంబు వాంఛింప, వా
రణ వాజి వ్రజమున్ శతాంగములు సామ్రాజ్యంబు నేఁగోర, ని
మ్మన మాన్యంబులు సుగ్రహారములు, నిన్ యాచింపుచున్నాఁడ ని
చ్చి ననుం బ్రోపు త్వదీయలోకసుఖమున్, శ్రీ రామలింగేశ్వరా.

మ. భుజగం బెంతటిపుణ్యమున్నలిపె నామోదంబునన్ జూచి, తా
గజ మేమేలునొనర్చె? శాక్యరమునిన్ గాంక్షించి యేమిచ్చె? లూఁ
త జగంబందున నేతపంబు సలిపెన్? దత్పద్ధతిన్ బ్రోవుమా
నిజమున్బల్కిన నిష్ఠురంబు గలుగు శ్రీ రామలింగేశ్వరా. 87

మ. అసురుల్, దేవత లబ్ధిఁ ద్రచ్చఁగ సముద్యచ్ఛక్తి హాలాహలం
బు సముద్భూతమునొంది, వారలను బాముల్ వెట్ట, నే తెంచి ని
న్న సకృద్భక్తిని వేఁడ నీ వరిగి యా హాలాహలంబు న్భుజిం
చి సుఖంబీయవె? భక్తవత్సల! శివా! శ్రీ రామలింగేశ్వరా. 88

శా. వాత్సల్యంబువహించి, భూరిబలదుర్వారుండ వీ వయ్యు, న
త్యుత్సాహంబున భిల్లరూపమును మాయోపాయతం దాల్చి, భీ
భత్సుం బాశుపతాస్త్రమిచ్చి కృప పెంపారంగ మన్నింపవే
చిత్సద్రూపక! భక్తవత్సల! శివా! శ్రీ రామలింగేశ్వరా. 89

మ. మొదటన్ గావఁగఁజాలనంచని మహామోదంబుతోఁ గృష్ణ పా
ర్థ దృఢాజిన్ జని వద్దువద్దనుచు యుద్ధంబడ్డుమాన్పించి, నీ
దు దయన్ లోకము లెంతయున్ బొగడ బీతున్ బాపుమాయంచు భూ
రి దయన్ గావఁగ లేదె నీవు గయునిన్! శ్రీ రామలింగేశ్వరా.

మ. అరిరాక్షఃసంచయాభ్ర, పాతకమహోగ్రాభీలవాతా, కుమా
ర్గరతిః పాంచజనాశుగాహి, మదముఖ్యాహిస్సుపర్ణా! నినున్
నిరతం బుజ్వలభక్తియుక్తిఁ దగవర్ణింపంగ నావంకఁ జూ
చిరయంబొప్పఁగఁ గోర్కులీఁదగదొకో శ్రీ రామలింగేశ్వరా.

శా. కారుణ్యాంబుధివంచు, భక్తజనహృత్కంజాత భానుండ వం,
చాఘౌఘ మహాటవీ దహనుఁడం, చత్యంతశూరుండ వం
చీరీతిన్ నిను వేఁడినాఁడ; దయలేదే కోశమందన్న నేఁ
జేరన్ నిన్ను వరంబు లీయుమనుచున్ శ్రీ రామలింగేశ్వరా.

శా. పారావారసమానమై, భయదమై, పాపాలవాలంబు, ని
స్సారంబై, యతిదుష్టకార్య చయవేశ్మంబై, భవద్భక్తికిన్
దూరంబై చను సంసృతిన్ సుఖదమంచున్ నమ్మఁడెవ్వాఁడు, నీ
చే రక్షింపఁబడంగ వాఁడుతగునో శ్రీ రామలింగేశ్వరా. 93

శా. హీనుండైన, దరిద్రుఁడైన, శ్వపచుండేమైన, సన్మార్గియై
తా నీ ధ్యానపరుండయైన సకలస్తవ్యుండు, దుర్మార్గియై
తా నీ ధ్యానము సేయనట్టి ద్విజుఁడత్యంతంబు భూమీస్థలిన్
శ్రీనిన్ గన్ననుతింప నర్హుఁడగునే? శ్రీ రామలింగేశ్వరా. 94

మ. ధరణీచక్రము, నంతరిక్షమును, సాంద్రత్వంబునన్ గప్పిన
ట్టి రజవ్రాతము మేఘుఁడెవ్విధిగ దండించున్ మహావృష్టిచే
నరయ; న్మత్కలుషంపు ధూళి భవదీయంబౌ దయావృష్టిఁ జె
చ్చెర నీవ ట్లడఁపన్వలెన్ జుమి హరా! శ్రీ రామలింగేశ్వరా.

మ. ఘనపాపంబు లొనర్చువాఁడయిన నిన్ గాంక్షించి, నీదైన ద
ర్శనమున్ జేసి, నుతించినంతన యపారంబైన సౌఖ్యంబులన్

గను నీలోకమునందు, నాపయిన నీ గాంచున్ బరంబందు ధా
త్రిని నీ బోలిన దేవుఁ డున్నెతలఁపన్ శ్రీరామలింగేశ్వరా.

మ. అమలంబైన పరోపకారమును జేయన్ లేదు, లోకోపకా
రములౌ సత్కృతులన్ రచింపఁ, బృథుధర్మంబైన కార్యంబులే
సమయంబందునఁ జేయలేదు, నిను నిష్ఠన్ బూజ కావించెదన్
విమలంబౌ మది నాకొసంగు మెపుడున్ శ్రీరామలింగేశ్వరా.

మ. సరసుల్ సెప్పెడు నీతివాక్యములమెచ్చన్నోపక, దుర్నీతి త
త్పరుఁడౌ మిత్రుఁడు దా వచించుమృషలన్ తథ్యంబులంచున్మనో
దరణంజూపుచు, మోహముఖ్య దురితాధ్వంబందునన్ నిల్చి, సు
స్థిర ధర్మంబును దప్పినాఁడ, సదయా! శ్రీ రామలింగేశ్వరా.

మ. అరవిందాసనముఖ్య నిర్జరులు నీ యాజ్ఞన్ దలందాల్పఁ జూ
తురు, దైత్యాళ్ళినుగెల్వఁజాల, రిది యేదో గొప్పచిత్రంబు; సో
దర రక్షార్థము భిక్షమెత్తెదవు, దైత్యవ్రాతము లోకమున్
జిరబాధల్బొనరింపఁ ద్రుంపవిల మున్ శ్రీ రామలింగేశ్వరా. 98

శా. చాతుర్యంబును జూపలేదు; కవితాసామర్థ్యమున్ గాంచ నా
చేతంగాదు, ప్రయోగనైపుణియు నాస్తిత్వం, బలంకారము
ల్నీతు ల్సున్నయ,యాశతంబుఁగరుణన్ జేకొమ్ము, నీకిచ్చెదన్
"శీతాంశోరమృతార్పణ" మ్మనుగతిన్ శ్రీరామలింగేశ్వరా. 100

మ. కనకక్ష్మాధరచాప! ఖండితసుభక్తక్లేశ! కృత్తపాప! స
జ్జన సంరక్షణ! దైత్య శౌర్య సునితాంతస్ఫీత సంశిక్షణా!
ఘనరుద్రాక్షసుహార! ఘోరపృథులాఘ వ్రజ్యదూరా! విరిం
చినుతా! రక్షితనైజభక్తజనతా! శ్రీ రామలింగేశ్వరా. 101

మ. సురముఖ్యస్తవనీయ! మోహమయ సత్సూరిశదుర్జ్ఞేయ! తా
మరసాప్తాబ్జ కృశానునేత్ర! పృథులాంహవ్రాతజైత్రా! మహో
త్తరచక్షుశ్రవభూష! దానవసముద్రవ్రాతసంశోష! సు
స్థిరకారుణ్యకటాక్ష! భక్తవరదా! శ్రీరామలింగేశ్వరా. 102

మ. కలుగఁ వచ్చును బెక్కులోపఁ నిక్కంబీశ తంబందు, నీ
వలుకన్ బూనుచు దీనిఁగైకొన బోవంచున్ విచారింపనే
ల? లసద్భక్తిని జెప్పుచుంటిఁ జ లానీకు? లోపంబులఁ
జెలువంబొప్పఁగఁ జెప్పితిఁ పఁగా శ్రీ రామలింగేశ్వరా.

మ. కరిచర్మాంబరధారి మంగళ భక్తవ్రాతసంరక్షణా
దరణామంగళ, మద్రిజాహరు పద్మాక్షీశ్వరామంగళం,
బురుకారుణ్యసుచిత్త మము, శంభో! శంకరా! భక్తహృ
త్సిరవాసా! కొనుమంబుఁ గృపతో శ్రీ రామలింగేశ్వరా.

మ. వసుధన్ సాక్షికులాముఁడగుచుఁ భాసిల్లు శ్రీలక్ష్మయా
ఖ్యు సుతుండన్, నిబునాత్మను భవద్గుణౌఘము మేనెంతు, ని
న్న సకృద్భక్తి భజిఁ మంగపతి రాయాఖ్యుండ, నన్నేమఁజూ
చి సుఖంబీయవె క్తవత్సల!శివా! శ్రీ రామలింగేశ్వరా. 105.

సంపూర్ణము.—

13234